ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి

నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ

పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు

ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్లు,

మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006

9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 210 శనివారం 23 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

### విశాఖ ఇంటర్నేషనల్ డ్రగ్ డీల్ కేసు.....

## దూకుడు పెంచిన సిబిఐ




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** విశాఖ ఇంటర్నేషనల్ డ్రగ్స్ డీల్ కేసులో సీబీఐ అధికారులు దూకుడు పెంచారు. విశాఖ పోర్టులో పట్టుబడ్డ 25 వేల కేజీల కొకైన్, మాదకద్రవ్యాలపై ఆరా తీయనున్నారు.వేల కోట్ల రూపాయల డ్రగ్ రాకెట్ ను ఇంటర్‌పోల్ గుర్తించడంతో.. ఆపరేషన్ 'గరుడ'లో భాగంగా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. దాంతో సంధ్యా ఆక్వా కంపెనీ ప్రతినిధుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది.అయితే దేశంలోని వివిధ పోర్టులకు డ్రై ఈస్ట్ దిగుమతి అవుతోంది. విశాఖకు పెద్ద ఎత్తున యురోపియన్ దేశాల నుంచి ప్రతీ నెలా ఐదారు కంటైనర్లలో డ్రై ఈస్ట్ దిగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ వివరణ ఇచ్చింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరి పేరుతో ఆర్డర్లు పెట్టినట్లు తెలిపింది. ఈ ఏడాది జనవరి 14న బ్రెజిల్‌లో ఐసీసీబీ అనే కంపెనీ నుంచి రొయ్యల మేతలో వినియోగించే ఈస్ట్ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. ఓషన్ నెట్వర్స్ ఎక్స్‌ప్రెక్స్ ఎల్‌బీ 224348 సీల్‌లో ఉన్న కంటెయినర్ జర్మనీ మీదుగా మార్చ్ 16న విశాఖ పోర్టుకు వచ్చింది. మార్చి 19న సంధ్యా ఆక్వా ప్రతినిధుల సమక్షంలో సీబీఐ బృందం కంటైనర్‌ను పరిశీలించింది. అందులో మాదక ద్రవ్యాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. కానీ అవి డ్రగ్స్ కాదని బ్రెజిల్ కంపెనీ నిర్ధారిస్తామంటుందని సంధ్యా ఆక్వా యాజమాన్యం చెబుతోంది. అదే సమయంలో సీబీఐ విచారణకు సహకరిస్తామంటుంది.అయితే, ఏపీలో గతంలో ఎన్నడూ లేని రీతిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి వచ్చిన ఓ కంటైనర్‌లో ఏకంగా 25 వేల కిలోల మత్తు పదార్థాలను గుర్తించారు సీబీఐ, కస్టమ్స్ అధికారులు. వైజాగ్‌లో సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ లోడ్ బుక్ అయ్యింది. ఆక్వా ఎక్స్‌పోర్ట్ కంపెనీకి బ్రెజిల్ నుంచి డ్రగ్స్ లోడ్ వస్తుందని ఈ నెల 18న ఇంటర్‌పోల్.. ఢిల్లీలోని సీబీఐకు సమాచారం ఇచ్చింది. అంతర్జాతీయ డ్రగ్ రాకెట్ ప్రమేయం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో వెంటనే ఆపరేషన్ గరుడ చేపట్టింది సీబీఐ.

వివరాలు 2లో

# జగన్ వ్యూహాలకు చెక్.. పెడుతున్న మోడీ.. షా..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. అసెంబ్లీకి, లోక్ సభకు ఒకేసారి జరగబోతున్న ఎన్నికల ఫలితాలు జూన్ నాలుగో తేదీన విడుదల కానున్నాయి. గత ఎన్నికల సమయంలో ప్రత్యేక హోదా విషయంలో ఎన్డీయేతో విభేదించి చంద్రబాబు బయటకు వచ్చేశారు.అదంతా జగన్ ట్రాప్ అని, ఆ మాయలో పడొద్దంటూ మోడీ ప్రత్యక్షంగానే చంద్రబాబుకు హెచ్చరికలు జారీచేశారు.అయినా వినిపించుకోని చంద్రబాబు 2019 ఎన్నికల్లో తగిన ప్రతిఫలాన్ని పొందారు. ఐదు సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరతానని అడుగుతుండటంతో మెత్తపడ్డ మోడీ-షా ద్వయం అందుకు ఓకే చెప్పారు. తాజాగా చిలకలూరిపేట సభలో కూడా నరేంద్రమోడీ మరోసారి జగన్ ట్రాప్ లో పడొద్దని చంద్రబాబును పరోక్షంగా హెచ్చరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ పార్టీ షర్మిలను ప్రయోగించిందని, జగన్, షర్మిల ఒక్కటేనని, ఇప్పుడు కూడా జగన్ ట్రాప్ లో పడొద్దన్నారు.వ్యూహ ప్రతి వ్యూహాల్లో దిట్ట అయిన మోడీ-షా ఏపీలో వైఎస్ జగన్ అనుసరించబోతున్న వ్యూహాలను పసిగట్టి కూటమి నేతలను అప్రమత్తం చేస్తున్నారు. వాలంటీర్లద్వారా సానుభూతి పొందేందుకు వైఎస్ జగన్ ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. వాలంటీర్లంతా దాదాపుగా వైసీపీ సానుభూతి పరులే. వారంతా ఆ పార్టీకి సహ కరించే క్రమంలో తెలుగుదేశం పార్టీ వల్ల చాలామంది పై కేసులు నమోద వడంతో పాటు ఉద్యోగాల నుంచి తొలగింపబడతారు.. ఈసీ జోక్యం చేసుకు ంటుంది.



కోర్టులు సైతం కలగజేసుకుంటాయనేది వైసీపీ ప్లాన్ గా ఉంది.ఈ రెండు నెలలు వాలంటీర్లను పక్కనపెట్టాలనే సూచనలు వస్తాయి.. సంక్షేమ పథకాలను ప్రజ లకు చేరువచేయాలని తాను అనుకున్నానని, ప్రతిపక్షాలు దూరం చేశాయనే ప్రచా రాన్ని తీసుకువెళ్లాలని ప్రణాళికలు రచించుకుంటోంది. ఇది పూర్తిగా జగన్ ట్రాప్ గా కనపడుతోందని, చంద్రబాబు, పవన్ కల్యాణ్ అప్రమత్తంగా ఉండాలని బీజేపీ అధిష్టానం నుంచి సూచనలు వచ్చినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చెబుతున్నారు.

## రోజాకు చెక్ పెట్టేందుకు నగరి నుండి స్వీటీ పోటీ..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** ప్రస్తుత కాలంలో సినీ ఇండస్ట్రీలో కొనసాగే వారు పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అలా ఇప్పటికే అనేకమంది ఎంట్రీ ఇచ్చి మంచి పేరును సైతం సంపాదించుకున్నారు.ఇక తాజాగా ఇదే రీతిలో అనుష్క శెట్టి కూడా వెళుంది. కొన్ని దశాబ్దాల కాలం నుంచి ఇండస్ట్రీలో రాణిస్తూ తనదైన ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవల మిస్ శెట్టి మిస్టర్ పోలీ శెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది.ఇక ప్రస్తుతానికి అయితే స్వీటీ తెలుగులో ఎటువంటి సినిమా చేయడం లేదు. అయినప్పటికీ ఈమె పాపులారిటీ మాత్రం తగ్గడం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన అభిమానులతో టచ్ లో ఉంటున్న ఈ ముద్దుగుమ్మ పై ఇప్పటికే అనేక రూమర్స్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. కొంతకాలం నాగార్జునతో ఈమెకి రిలేషన్ ఉందని పుకార్లు జరగగా అనంతరం ప్రభాస్‌కి అనుష్కకి పెళ్లి అంటూ అనేక రూమర్స్ వచ్చాయి.ఇక నాగార్జున రూమర్స్ పై స్వీటీ స్పందించకపోయినా ప్రభాస్ మరియు అనుష్క పై వచ్చిన రూమర్స్ పై స్పందించింది. తనకి ప్రభాస్కి మధ్య ఫ్రెండ్షిప్ తప్పితే ఏమీ లేదని వెల్లడించింది కూడా. కానీ ఈమె వ్యాఖ్యలని ఎవ్వరూ పట్టించుకోకుండా నిత్యం

వివరాలు 2లో

## ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వైసిపి నేతల ఫిర్యాదు




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** ఏపీలోని వైసీపీ నేతలు ఎన్నికల సంఘాన్ని కలిశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కలిశారు.విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో వైసీపీపై ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు ఈసీకి ఫిర్యాదు చేశారు. కాగా విశాఖ తీరంలో సుమారు 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ ను అధికారులు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై కొందరు రాజకీయ నేతల హస్తం ఉందన్న వార్తల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో డ్రగ్స్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## కేజ్రీవాల్ అరెస్టు దుర్మార్గం: పినరయి విజయన్



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 22:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టును కేరళ సిఎం పినరయి విజయన్ తీవ్రంగా ఖండించారు. అరెస్టు పూర్తిగా దుర్మార్గమైనదని, లోక్‌సభ ఎన్నికల ముందు అన్ని ప్రతిపక్ష పార్టీల గొంతును అణిచివేయడానికి ఒక పన్నాగంగా విజయన్ విమర్శించారు. అలాగే ఈ అరెస్టు ప్రజాస్వామ్య ప్రక్రియకు భయపడే వారి పిరికితనాన్ని వెల్లడిస్తుందని అన్నారు. అలాగే అధికార దుర్వినియోగాన్ని ఎదుర్కొవడానికి సమిష్టి చర్యలకు విజయన్ పిలుపునిచ్చారు.

### ఖాతాలను స్తంభింపచేయడం నుంచి ముఖ్యమంత్రుల అరెస్టు వరకూ వెళ్లింది : రాహుల్ గాంధీ

దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న నియంతృత్వం ఇప్పుడు ముఖ్యమంత్రుల అరెస్టు వరకూ వెళ్లిపోయిందని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ విమర్శించారు. మీడియాతో సహా అన్ని సంస్థలను గుప్పిటలోకి తీసుకోవడం, పార్టీలను విభజించడం, సంస్థలను నుంచి డబ్బులు వసూలు చేయడం, ప్రధాన ప్రతిపక్ష పార్టీల బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేయడం వరకూ చేసిన నియంతృత్వానికి అది సరిపోక ఇప్పుడు ముఖ్యమంత్రుల అరెస్టు వరకూ వెళ్లిందని రాహుల్ విమర్శించారు.

### అధికారం కోసం బిజెపి ఎంతకు తెగిస్తుందో.. : శరద్‌పవార్


కేజ్రీవాల్ అరెస్టును నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు శరద్‌పవార్ తీవ్రంగా ఖండించారు. అధికారం కోసం బిజెపి ఎంతకు తెగిస్తుందో, ఎంత లోతుకు దిగుతుందో కేజ్రీవాల్ అరెస్టుతో అర్థమవుతుందని విమర్శించారు. 'ప్రతిపక్షా పార్టీలను వేధించడానికి కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యంగా లోక్ సభ ఎన్నికలు సమీపిస్తు వేళ అధికారం కోసం బిజెపి ఎంతకు తెగిస్తుందో ఈ అరెస్టుతో అర్థమవుతుంది. ఈ రాజ్యాంగ విరుద్ధ చర్యకు వ్యతిరేకంగా 'ఇండియా' వేదిక ఐక్యంగా నిలుస్తుంది' అని శరద్‌పవార్ తెలిపారు.

### ఓటమి తప్పదన్న భయంతోనే : స్టాలిన్

'దశాబ్దపు వైఫల్యాలు, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయం'

వివరాలు 2లో

## టిడిపి మూడో జాబితా విడుదల



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** టీడీపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలైంది. 11 శాసనసభ స్థానాలతో పాటు 13 ఎంపీ అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. పొత్తులో భాగంగా 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల్లో టీడీపీ పోటీ చేయనుంది.ఇదివరకే 128 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా మరో 11 మందిని వెల్లడించింది. 5 అసెంబ్లీ, 4 ఎంపీ స్థానాలను పెండింగులో ఉంచింది. అసెంబ్లీ స్థానాల అభ్యర్థులు.. పలాస-గౌతు శిరీష, పాతపట్నం- మామిడి గోవిందరావు, శ్రీకాకుళం-గొండు శంకర్,శృంగవరపుకోట- కోళ్ల లలితకుమారి, కాకినాడ సిటీ- వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు),అమలాపురం (ఎస్సీ)- అయితాబత్తుల ఆనందరావు, పెనమలూరు-బోడె ప్రసాద్, మైలవరం- వసంత వెంకట కృష్ణప్రసాద్,

వివరాలు 2లో

## 27న జనసేన పార్టీ ఎన్నికల శంఖారావం



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** ఆంధ్రప్రదేశ్ రోడ్లపై మరోసారి వారాహి దూసుకెళ్లనుంది. మార్చి 27న పిఠాపురం నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. మరోవైపు పార్టీలో అసంతృప్త వైనేతలను బుజ్జగిస్తున్నారు మనోహర్, నాగబాబు.. ఇంకోవైపు ప్రచారంలోకి దుసుకుపోతోంది జనసేన.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ప్రచార పర్వాన్ని హోరెత్తించనున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.

వివరాలు 2లో

# విశాఖ ఇంటర్నేషనల్ డ్రగ్ డీల్ కేసు..... దూకుడు పెంచిన సిబిఐ

(మొదటి పేజీ తరువాయి)

విశాఖలోని సీబీఐ, కస్టమ్స్ అధికారులను అప్రమత్తం చేశారు ఢిల్లీలోని సీబీఐ ఉన్నతాధికారులు. జనవరి 14న బ్రెజిల్‌లోని శాంటోస్ పోర్ట్‌లో బయల్దేరిన సరుకు రవాణా నౌక.. జర్మనీలోని హ్యాంబర్గ్ మీదుగా ఈ నెల 16న విశాఖ చేరింది. షిప్ తీరానికి చేరగానే కంటైనర్‌ను చెక్ చేశారు దర్యాప్తు బృందం అధికారులు. ఇందులో 25 కిలోల చొప్పున డ్రై ఈస్ట్‌తో మిక్స్ చేసిన డ్రగ్స్ వెయ్యి బ్యాగుల్లో నింపి ఉన్నాయి. ఈ నెల 19నే నార్కోటిక్స్ మెటీరియల్, నిపుణుల బృందంతో వచ్చిన సీబీఐ.. కంటైనర్‌లో డ్రగ్స్ ఉన్నట్లు నిర్ధారించింది. సీజ్ చేసిన కొకైన్ విలువ 50 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆపరేషన్ గరుడలో భాగంగా డ్రగ్స్‌ను సీజ్ చేసిన సీబీఐ.. ఏ1గా సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్‌ను చేరుస్తూ కేసు నమోదుచేసింది.అయితే తాము ఈ ఏడాది కొత్త ఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభించామని, రొయ్యల మేత తయారీకి ముడి సరుకు డ్రై ఈస్ట్‌ను బ్రెజిల్ నుంచి తెప్పించామంటున్నారు ఆక్వా కంపెనీ ప్రతినిధులు. 19న సరుకును ల్యాబ్ టెస్ట్‌కు తీసుకెళ్లారని, ఇవాళ మరోసారి చెకింగ్ జరుగుతుందని అన్నారు. తాము ఆర్డర్ చేస్తే డ్రై ఈస్ట్ వచ్చిందని తాము భావించామని, అసలందులో ఏముందో తమకు తెలీదంటున్నారు ఆక్వా కంపెనీ ప్రతినిధులు. డ్రగ్స్ అంటుంటడంతో ఇది ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని, తాము మాత్రం సీబీఐ విచారణకు సహకరిస్తామంటున్నారు సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు. ఏదేమైనా డ్రై ఈస్ట్ ఆర్డర్ చేస్తే.. డ్రై ఈస్ట్ మిక్స్‌తో డ్రగ్స్ ఎలా వచ్చాయన్నది విచారణలో తేలాలి. దీనికి వెనుకున్నది అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా అయితే... అసలు నిందితులను పట్టుకోవడానికి పూర్తి స్థాయిలో సీబీఐ సాక్ష్యాధారాలను సేకరించాల్సి ఉంటుంది. మరోవైపు డ్రగ్స్ కంటైనర్ వేదికగా రాజకీయ విమర్శలు వస్తున్నాయి.. ఎన్నికల తరుణంలో అస్త్రంగా మారింది వైజాగ్ డ్రగ్స్ కేసు.. తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి ప్రతిపక్షాలు.. సంధ్యా ఎక్స్పోర్ట్స్ తో రాజకీయ పార్టీల సాన్నిహిత్యంపై ఆరోపణలు, ప్రత్యారోపణలు వినిపిస్తున్నాయి.. అయితే, ఏ రాజకీయ పార్టీ తోనూ తమకు సంబంధం లేదని సంధ్యా ఆక్వా ఎక్స్ పోర్ట్స్ ప్రకటించింది.. కేవలం రొయ్యల మేతలో వినియోగించే ఈస్ట్ కోసమే ఆర్డర్ చేశామంటున్నారు నిర్వాహకులు

# 27న జనసేన పార్టీ ఎన్నికల శంఖారావం

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 27నుంచి ప్రచారంలో జోరు పెంచబోతున్నారు. ఓవైపు చంద్రబాబుతో కలిసి ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటూనే, మరోవైపు వారాహి వాహనంతో రాష్ట్రాన్ని చుట్టేయబోతున్నారు. పవన్ ప్రచారం కోసం వారాహి వాహనాన్ని ఇప్పటికే రెడీ చేశారు ఆపార్టీ నేతలు. జనసేన నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున వారాహి వాహనంపై ఈనెల 27నుంచి జిల్లాల ప్రచారానికి సిద్ధమవుతున్నారు పవన్.ముందుగా తాను పోటీ చేస్తున్న పిఠాపురం నుంచి 27న ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారు జనసేన అధినేత పవన్. జనసేన పోటీ చేసే 21 నియోజకవర్గాల్లో వారాహివాహనంతో పవన్ ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తొలి విడతలో 10 ముఖ్యమైన నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించే విధంగా పవన్ కళ్యాణ్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ఒకవైపు జనసేన పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం సాగిస్తూనే, మరోవైపు కూటమి తరపున జరిగే ఎన్నికల ప్రచార సభల్లో కూడా పవన్ కళ్యాణ్ పాల్గొనేందుకు ప్లాన్ చేస్తున్నారు.జనసేన పార్టీలో అసంతృప్తులపై పవన్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. పలు నియోజకవర్గాల్లో సీటు విషయంలో ఆందోళన చేస్తున్న నేతలను మంగళగిరి పిలిపించి వన్‌టూవన్ మాట్లాడుతున్నారు పవన్. విజయవాడ వెస్ట్ సీటు విషయంలో నిరసన తెలుపుతున్న పోతిన మహేష్‌తో పవన్ భేటీ అయ్యారు. వెస్ట్ సీటు విషయంలో పొత్తు పార్టీలతో చర్చలు జరుపుతున్నాం.. 100 పర్సెంట్ న్యాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చినట్లు చెప్పారు పోతిన మహేష్.తిరుపతి ఇన్‌ఛార్జ్ ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిత్వంపై నెలకొన్న పేచీపై ఆరా తీస్తున్నారు పవన్. ఆరణి విషయంలో పార్టీ సొంత కేడర్‌తోపాటు తెలుగుదేశం నేతలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో పునరాలోచన చేస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. వివాదం సర్దుమణిచేందుకు తిరుపతి జనసేన కేడర్‌ని పార్టీ అధిష్టానం మంగళగిరి పార్టీ ఆఫీసుకి పిలిపించి మాట్లాడింది. తిరుపతి జనసేన ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్ తో పాటు 25 మందితో నాగబాబు భేటీ అయ్యారు. తిరుపతి కేడర్ అభిప్రాయాన్ని తెలుసుకొని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు నాగబాబు.అలాగే అమలాపురం, పి.గన్నవరం, భీమిలి నేతలతోను నాగబాబు మంగళగిరి ఆఫీసులో సమావేమయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో జనసేనకు టికెట్ కేటాయించాలని ఆందోళన చేస్తున్న నేతల అభిప్రాయన్ని తెలుసుకొని.. అసంతృప్తులను బుజ్జగిస్తున్నారు నాగబాబు. మరోవైపు రామచంద్రాపురం నేతలు నాదెండ్ల మనోహర్‌తో భేటీ అయ్యారు. రామచంద్రాపురం సీటు జనసేనకు కేటాయించాలని పట్టుబడుతున్నారు.

# అత్యాశకు పోయి అరెస్టు అయ్యాడు..
# అన్నా హజారే కీలక వ్యాఖ్యలు..!

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 22:** లోక్పాల్ ఉద్యమనేత అన్నా హజారే అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్పై స్పందించారు. మద్యానికి దూరంగా ఉండాలని తాను ఎన్నో సార్లు చెప్పినట్టు గుర్తు చేశారు.డబ్బుకి ఆశపడి కేజ్రీవాల్ ప్రత్యేకంగా ఓ పాలసీయే చేశారని అన్నారు. అటు ప్రతిపక్షాలు కేజ్రీవాల్కి మద్దతుగా నిలబడుతుండగా..అన్నా హజారే మాత్రం ఆప్ అసలు ఆ పాలసీ రూపొందించకుండా ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు."మద్య నిషేధంపై నాతో పాటు ఉద్యమం చేసి, నా వెన్నంటే ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడిలా లిక్కర్ పాలసీ స్కామ్లో అరెస్ట్ అవడం చాలా బాధగా ఉంది. కానీ మనమేం చేయగలం. ఏం జరిగినా అది చట్ట ప్రకారమే జరిగింది"



### గతంలోనే లేఖ రాసిన హజారే..

2011లో అవినీతి వ్యతిరేకంగా అన్నా హజారే భారీ ఉద్యమం చేశారు. ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ఆయనతో పాటే ఉద్యమించారు. అప్పుడే కేజ్రీవాల్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించారు. రాజకీయాల్లోకి వెళ్లడం ఇష్టం లేని అన్నా హజారే కేజ్రీవాల్కి బయట నుంచి మద్దతునిచ్చారు. కానీ...కొన్ని అంశాల్లో పార్టీని విమర్శించడంలో మాత్రం వెనకాడ లేదు. అటు కేజ్రీవాల్ ఈ విమర్శల్ని పట్టించుకోలేదు. లిక్కర్ పాలసీపై గతంలోనే అన్నాహజారే తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. తన ఆవేదనంతా వివరిస్తూ 2022లో సీఎం కేజ్రీవాల్కు లేఖ రాశారు. "మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నేను రాస్తున్న మొట్ట మొదటి లేఖ ఇది. మీ ప్రభుత్వం తీసుకొచ్చిన లిక్కర్ పాలసీ గురించి తెలిసి చాలా బాధగా అనిపించింది. మద్యంలాగే అధికారమూ మత్తునిస్తుంది. మీరు అధికారం మత్తులో ఉన్నట్టుగా అనిపిస్తోంది" అని ఆ లేఖలో ప్రస్తావించారు. 2021-22లో ఢిల్లీ ప్రభుత్వం లిక్కర్ పాలసీని రూపొందించింది. మద్యం షాప్లని 100% ప్రైవేటీకరణ చేసింది. తద్వారా ప్రభుత్వంపై భారం తగ్గుతుందని చెప్పింది. హోల్సేలర్స్కి 12% లాభాలు వచ్చేలా, రిటైలర్స్కి ఏకంగా 185% లాభాలు వచ్చేలా పాలసీ తయారు చేసింది. అయితే.. హోల్సేలర్స్కి ఇచ్చిన 12% లాభాల మార్జిన్లో దాదాపు 6% తమకు ఇచ్చేలా ఆప్ ప్లాన్ చేసుకున్నట్టు ఆరోపణలున్నాయి. సౌత్ గ్రూప్ విజయ్ నాయర్కి రూ.100 కోట్లు ముట్టజెప్పినట్టు ఈడీ చెబుతోంది. అసలు మొత్తంగా ఇది రూ.100 కోట్ల కుంభకోణం కాదని రూ.600 కోట్ల వరకూ స్కామ్ జరిగిందని కోర్టుకి వివరించింది.

# టీడీపీ నాయకుల తప్పుడు ఆరోపణలపై సీఈవోకు వైసీపీ నాయకుల ఫిర్యాదు

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 22:** విశాఖ పోర్టులో భారీ ఎత్తున లభ్యమైన డ్రగ్స్ వెనుకాల వైసీపీ పెద్దల హస్తం ఉందని టీడీపీ చేస్తున్న ఆరోపణలపై వైసీపీ నాయకులు శుక్రవారం ఏపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఈవో ముఖేష్‌కుమార్‌మీనాను వైసీపీ నాయకులు పేర్నినాని, లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.పేర్నినాని మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి ఆదారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేసే వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో వైసీపీని దెబ్బతీసేలా టీడీపీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌కు విదేశాల్లో ఉన్న కొందరితో సత్సంబంధాలు ఉన్నాయని వారే అక్కడి నుంచి డ్రగ్స్ తెప్పించారని ఫిర్యాదు చేశారు.డ్రగ్స్ స్వాధీనంపై లోతుగా విచారణ జరపాలని కోరారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారిపోతాడని విమర్శించారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చెక్కుల పంపిణీ చేసి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని ఆరోపించారు.



# ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఫైర్.. కత్తి సింబల్‌తో నిరసన తెలుపుతూ ట్వీట్



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 22:** ఆంధ్రప్రదేశ్‌లో జరుగబోయే ఎన్నికల్లో టికెట్లు లభించని నాయకులు ఆయా పార్టీల తీరుపై తీవ్ర అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి టీడీపీలోకి మారిన తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పార్టీ పేరు, వ్యక్తుల పేర్లు ప్రస్తావించకుండానే శుక్రవారం సోషల్ మీడియా ద్వారా వినూత్నంగా నిరసన తెలిపారు.' రాజకీయాలు ఎలా ఉంటాయో.. ఎవరు ఎలాంటి వారో ఈరోజు అర్థం అయ్యిందని ' పేర్కొంటు బాపట్లను ట్యాగ్ చేస్తూ పక్కనే కత్తి సింబల్‌తో ట్వీట్ చేశారు. 2019లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె రెండు సంవత్సరాల క్రితం సీఎం జగన్ విధానాలు నచ్చక టీడీపీలో చేరారు.వచ్చే ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్ స్థానమైన తిరువూరు గాని , బాపట్ల ఎంపీ అభ్యర్థిగా గాని చంద్రబాబు ప్రకటిస్తారని భావించిన ఆమెకు నిరాశే ఎదురయ్యింది. శుక్రవారం చంద్రంబాబు ప్రకటించిన మూడో జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో ఆమె తీవ్ర అసంతృప్తికి లోనై వినూత్నంగా నిరసన తెలుపుతూ ట్వీట్ చేయడం సంచలనంగా మారింది.

# కేజ్రీవాల్ అరెస్టు దుర్మార్గం: పినరయి విజయన్

(మొదటి పేజీ తరువాయి)

కారణంగానే కేజ్రీవాల్ అరెస్టు జరిగిందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విమర్శించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వం జుగుప్సాకరంగా వ్యవహరించిందని ఆరోపించారు.

# రోజాకు చెక్ పెట్టేందుకు నగరి నుండి స్వీటీ పోటీ..!

(మొదటి పేజీ తరువాయి)

వీరిపై ఏదో ఒక వార్త క్రియేట్ చేస్తూనే ఉంటున్నారు. ఇక తాజాగా స్వీటీ పై మరొక వార్త వైరల్ గా మారింది.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం జనసేన నుంచి నగరి ఎమ్మెల్యేగా అనుష్క పోటీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అదే నియోజకవర్గంలో ఆపోజిట్ లీడర్ అయిన రోజా కి ఇది గట్టి దెబ్బ అని చెప్పొచ్చు. ఇంతకాలం పాలిటిక్స్‌కి ఎంతో దూరంగా ఉన్న అనుష్క ఉన్నట్లుండి ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు. అది కూడా జనసేన తరపు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో ఈమెకి పలువురు మద్దతుగా నిలిచారు.సినీ ఫీల్డ్‌కి చెందిన వారికి వారే సపోర్ట్ చేయాలి అని అర్థం చేసుకున్న అనుష్క తన వంతు సహాయం చేస్తూ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఒప్పుకుందట. ఇక మన స్వీటీ పాపులారిటీ ఎలాంటిదో మనకు తెలిసిందే. నిజాలు మాట్లాడుతూ నిక్కొచ్చుగా ఉండే వారిలో అనుష్క శెట్టి కూడా ఒకరు. అలాంటి అనుష్క శెట్టి రోజాకి డీటుగా నిలబడడంతో దెబ్బకి షాక్‌లో ఉండిపోయింది రోజా. మరి వీరిద్దరిలో ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి.

# టిడిపి మూడో జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

నరసరావుపేట- చదలవాడ అరవిందబాబు,చీరాల- మద్దులూరి మాలకొండయ్య,యాదవ్ సర్వేపల్లి- సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి,లోక్సభ స్థానాల అభ్యర్థులు..,శ్రీకాకుళం- కింజరాపు రామ్మోహన్నాయుడు,విశాఖపట్నం- మతుకుమిల్లి భరత్,అమలాపురం- గంటి హరీష్,ఏలూరు- పుట్టా మహేశ్ యాదవ్,విజయవాడ- కేశినేని శివనాథ్ (చిన్ని),గుంటూరు- పెమ్మసాని చంద్రశేఖర్,నరసరావుపేట- లావు శ్రీకృష్ణ దేవరాయలు,బాపట్ల- టి.కృష్ణ ప్రసాద్,నెల్లూరు- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,చిత్తూరు- దగ్గుమళ్ల ప్రసాదరావు,కర్నూలు- బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు),నంద్యాల- బైరెడ్డి శబరి, హిందూపురం- బీకే పార్థసారథి.

# విశాఖలో 25 కిలోల డ్రగ్స్ పట్టివేత

**- బ్రెజిల్ నుంచి వచ్చిన కంటైనర్‌లో గుర్తింపు**



**ఆంధ్ర ప్రగతి/హైదరాబాద్, మార్చి 22:** విశాఖ తీరంలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టు రట్టయింది. బ్రెజిల్ నుంచి విశాఖలోని ఓ ప్రైవేటు ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు వచ్చిన కంటైనర్‌లో 25 వేల కిలోల మత్తుపదార్థాలు ఉన్నట్టు సీఐబీ అధికారులు గుర్తించారు. సమాచారం మేరకు ఢిల్లీ సీబీఐ అధికారులు.. విశాఖలోని సీబీఐ, కస్టమ్స్ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు. ఆ కంటైనర్‌ను పట్టుకొన్నారు.ఆపరేషన్ గరుడలో భాగంగా అధికారుల బృందం ఈ భారీ ఎత్తున డ్రగ్స్‌ను సీజ్ చేసింది. విశాఖలోని కన్సిగ్స్ పేరుతో ఓ ప్రైవేటు కంపెనీకి 25కిలోల చొప్పున 1000 బ్యాగుల్లో డ్రగ్స్ నింపి సరఫరా చేసినట్టు తెలుస్తున్నది. జర్మనీలోని హ్యాంబర్గ్ మీదుగా ఈ నెల 16న ఆ కంటైనర్ విశాఖ చేరినట్టు సీబీఐ అధికారులు గుర్తించారు. 19న సీబీఐ బృందం సరకును పరిశీలించింది. అందులో మాదకద్రవ్యాలు ఉన్నట్టు తెలుసుకొని.. పరీక్షకు తీసుకెళ్లినట్టు తెలిసింది. బ్రెజిల్ అడ్రస్, ఇకడి విశాఖ ప్రైవేటు కంపెనీ కన్సిగ్స్ పేరు ఆధారంగా సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు.

## చలివేంద్రమును ప్రారంభించిన కొమ్ము సీతక్క



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం మార్చి 22:** పాణ్యం మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద దాహాన్ని తీర్చేందుకు ఉచిత తాగునీటి కూలింగ్ చలివేంద్రాన్ని పాణ్యం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న శిరీష అలియాస్ కొమ్ము సీతక్క చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం కొమ్ము సీతక్క చలివేంద్రాన్ని ప్రారంభించారు.వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాత సీతక్క అభినందనీయురాలు అని ఆటో యూనియన్ వర్కర్స్ స్థానిక ప్రజలు కొనియాడారు.నిత్యం అనేక ప్రాంతాల నుంచి ప్రయాణికులు వచ్చిపోతూ ఉంటారని,ఈ వేసవి కాలంలో నీటి కోసం కూల్‌డ్రింక్ షాప్స్ లో అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఈ చలివేంద్రం వలన ప్రయాణికులు దాహార్తి తీర్చుకుంటారు.నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆమె అన్నారు. ఆటో వర్కర్స్ మరియు పాదచారులు పాల్గొన్నారు.

## 34వ వార్డులో టీడీపీ నుండి వైసీపీ సొంత గూటికి చేరిన యువత



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** నంద్యాల పట్టణం 34వ వార్డు వెంకటాచలం కాలనీ నుండి మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో యువత టీడీపీ నుండి వైసీపీ సొంత గూటికి చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈనెల 28వ తేది నంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... నాడు వీరంతా వైసీపీలో ఉన్న యువకులు నేడు తిరిగి తమ గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులైన వీరంతా పార్టీ భలోపేతానికి, నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు. యువతే జగన్ మోహన్ రెడ్డికి స్టార్ క్యాంపైనర్లని కితాబిచ్చారు. పార్టీలో చేరిన వారు శేఖర్, నరసింహులు, చింటు, రఫీ, పక్షా, శివ, శ్రీనాథ్, వంశీ వారి మిత్రబృందం, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మహానందిలో అధికార వైఎస్ఆర్సీపీకి షాక్..



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** శ్రీశైలం నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో వలసల పరంపర రోజు రోజుకు ఉధృతంగా కొనసాగుతోంది. శుక్రవారం మహానంది కి చెందిన చిన్న రంగస్వామి, శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో ఉమా దేవి, సురసుర చంద్ర, నాగరాజు, నరసింహం, చాముండి, మాధవి, సావిత్రి, శాంతి, నాగమణి,బండి శివకుమార్ తదితరులతో పాటు 60 కుటుంబాలు వేల్పనూరు నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# విశ్వనగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎన్ఎండి ఫిరోజ్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** నంద్యాల పట్టణం లోని విశ్వనగర్ యూత్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాము , పారిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్న పరిశ్రమలు కూడా ఈ రాష్ట్రనుంచి తరిమి కొట్టిందని యువత ఉపాధి లేక ఇంట్లో జరగక అల్లాడిపోతున్నారన్నారు . అంతేకాకుండా నవరత్నాలు అని చెప్పి సరిగ్గా వాటిని కూడా అమలు చేయకుండా ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు. వీటి అన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు గారిని సీఎం చేసుకొని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కాకుండా మన నంద్యాలలో కూడా



పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అంతే కాకుండా యువత చెడు దారి పట్టకుండా మంచి మార్గంలో నడుచుకుంటూ ఉన్న ఊరికి తల్లిదండ్రులకు




మంచి పేరు తీసుకొని రావాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్ కాజా హుస్సేన్ , మద్దయ్య , చాంద్ , తిమ్మయ్య , హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిష్టం వినియోగాన్ని విస్తృత పర్చండి

**- ఎన్నికల విధులో పాల్గొనే ఉద్యోగుల ఆప్షన్ మేరకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి22:** వచ్చే నెల 3 వ తేదీన సీజర్ అంశంపై సి.ఎస్, డిజిపిలతో భారత ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిష్టం వినియోగాన్ని విస్తృత స్థాయిలో మెరుగు పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరును సమీక్షించారు.కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సీజర్ అంశంపై ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్టపర్చాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్ పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్ ను



ఉంచాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో నున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పని సరిగా పొందాల్సి ఉందన్నారు. అయితే నేరుగా గానీ, ఎన్కోర్ పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి దురటనలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఎటు వంటి దురటనలు జరిగినా తక్షణమే తగు చర్య తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబందించిన వాస్తవ నివేదితను వెంటనే తమ పంపాలన ఆదేశించారు.ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబందించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్-7 లను మరియు వివరాలను సరిదిద్దేందుకు సంబందించి పెండింగ్ లో నున్న ఫార్మ్-8 లను చట్టబద్ధమైన విదానంలో ఈ నెల 26 లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని, క్రమ పద్దతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫార్మ్-6 లను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజూ తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ఈ నివేదికలు పంపే విషయంలో ఏమాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని ఆదేశించారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని జాగ్రత్తగా లెక్కించండి

**- జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 22:** రానున్న సాధారణ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేసే వ్యయాన్ని జాగ్రత్తగా లెక్కింపు వేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి సహాయ వ్యయ లెక్కింపు అధికారులు, వీడియో సర్వే లైన్ టీమ్ లు, వీడియో వ్యూవింగ్ టీమ్ లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితిపై సహాయ లెక్కింపు, వీడియో సర్వే లైన్ టీం అధికారుల శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డిఎస్పి తదితరులు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ టి.రాహూల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తమ ఎన్నికల ప్రచారానికి ఎన్నికల సంఘం సూచించిన మేరకే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఈ మేరకు ఖర్చు చేసే వ్యయాన్ని లెక్క కట్టి ఏరోజుకారోజు నివేదికలను ఇవ్వాలని సూచించారు. నంద్యాలలోని నంది లిక్కర్ ఫ్యాక్టరీలో మద్యం ఎంతవరకు డిస్ట్రిబ్యూషన్ అవుతుందో రోజువారీ అప్డేట్ తీసుకోవాలన్నారు, కచ్చితంగా డైలీ రిపోర్టు మైంటైన్ చేయాలని సంబధిత అధికారులు ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ పంపిణీ జరిగేటప్పుడు వాటిని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు,



పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, ఆహార పదార్థాల ఖర్చులతో సహా లెక్కించాలన్నారు. అందుకు సంబంధించి ఖచ్చితమైన అప్రూవల్ రేట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. సివిజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 10 లక్షలకు మించి లావాదేవాలు జరిగితే ఎల్ డి యం ద్వారా నివేదికలు తెప్పించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నుండి వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్, పెయిడ్ న్యూస్ కు సంబంధించిన వాటిని కూడా లెక్క కట్టి అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. పోటీ చేసే అభ్యర్థి మూడు రోజులు ముందుగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ అనుమతులు తీసుకోవాలని ఆయన వివరించారు. అలాగే సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా లల్లో వచ్చే ప్రతి సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు, ముఖ్యంగా అభ్యర్థి యొక్క కరపత్రాలు నోటీసు బోర్డులో ఉండాలి, తర్వాత ఎవరైనా కంప్లైంట్ చేసుకోవడానికి 48 గంటల సమయం ఉంటుందని, తర్వాత ఏ కంప్లైంట్ రాకపోతే వాటిని అభ్యర్థి వాడుకోవచ్చు అన్నారు. అలాగే వ్యయ లెక్కింపుకు సంబంధించి రిజిస్టర్ కచ్చితంగా మైంటైన్ చేయాలని ఆయన తెలిపారు. అలాగే పాండురంగాపురం టెంపుల్ ఆవరణంలో పార్టీకి సంబంధించిన పాటలు పెట్టినందున సంబంధిత టెంపుల్ కమిటీ వారికి ఎఫ్ఐఆర్ ఫైల్ చేస్తూ నోటీసు లు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గడపగడప ప్రోగ్రాంలో కరపత్రాలు పంచుతూ అందుకు సంబంధించిన అనుమతులు ముందుగా తీసుకోనందువలన సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేస్తూ నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతి చిన్న విషయాన్ని గమనిస్తూ వాటికి నోటీసులు ఇవ్వడం వల్ల తరువాత ఏమైనా పెద్ద సమస్యలు జరగకపోవడానికి అవకాశం ఉంటుందని ఆయన వివ రించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు, వీడియో సర్వే లైన్ టీంలు చురుకుగా పనిచేయాల్సి ఉంటుందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.

## ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించండి: సీఐ శివకుమార్ రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/మహానంది, మార్చి 22:** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతీ వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని నంద్యాల రూరల్ సీఐ శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, డబ్బు, మద్యం అక్రమ రవాణా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నమన్నారు.అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నామని,వాహనాల్లో అక్రమంగా ఏవైనా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేసి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన పార్టీపై మావోయిస్టు నేత గణేష్ తీవ్ర విమర్శలు

**ఆంధ్ర ప్రగతి/హైదరాబాద్, మార్చి 22:** : ఏపీ రాజకీయ పార్టీల విధానాలపై మావోయిస్టు కీలక నేత గణేష్ స్పందించారు. ముఖ్యంగా జనసేన పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. పవన్ కల్యాణ్ పార్టీ స్థాపించిన నాడు తమ పార్టీ కమ్యూనిస్ట్ భావజాలం గల పార్టీ అని ఊదరగొట్టాడు. కానీ నేడు బీజేపీతో పొత్తు పెట్టుకుని నీచ రాజకీయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్‌కు( స్థిరమైన రాజకీయ విధానం లేదు, అతడికి విశ్వసనీయత తక్కువని ఆరోపించారు. సినీ గ్లామర్, కాపు కులస్తుల గుర్తింపుతో రాజకీయ నిరుద్యోగులకు జనసేన ఒక వేదికగా మారిందని మీడియాకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు - ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం - నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు - జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** ప్రశాంత వాతావరణంలో త్వరలో జరుగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ రఘువీర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ రఘువీర్ రెడ్డి తెలియజేశారు.నేడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బేతంచెర్ల పోలీసు స్టేషన్ పరిదిలోని బుగ్గనిపల్లే గ్రామం మరియు సిమెంట్ నగర్ గ్రామాలలో ఎన్నికలలోఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో బేతంచెర్ల సిఐ ప్రియతం రెడ్డి, ఎస్సై శివశంకర్ నాయక్ వారి సిబ్బందితో పోలీసు కవాతు నిర్వహించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని అహోబిలం గ్రామం నందు టి.నరసింహులు సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో ఎన్నికలలోఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు తన సిబ్బందితో పాటు పోలీసు కవాతు నిర్వహించారు.పాణ్యం సర్కిల్ పరిదిలో గల గడివేముల పోలీసు స్టేషన్ పరిదిలోని బిలకలగుదురు గ్రామంలో ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) గురించి వివరించి రానున్న ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటు హక్కుని వినియోగించుకోమని, ప్రాంత, వర్గ, కుల విభేదాలను ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసి ఎస్సై వెంకట సుబ్బయ్య.అవుకు పోలీసు స్టేషన్ పరిదిలోని సుంకేశుల గ్రామంలో వివిధ పార్టీల నాయకులతో, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలతో అవుకు ఎస్సై సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో రాబోవు సార్వత్రిక ఎన్నిల గురించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గానీ గొడవలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తెలియజేస్తూ,రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని అలాగే గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల గురించి , సైబర్ మోసాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల జులేపల్లి గ్రామం నందు ఎస్సై సి.నాగార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి వివిద రాజకీయ పార్టీ నాయకులతో, గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు ఎన్నికలలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని వివరించి, రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై ,మహిళలపై జరుగు నేరాలపై అవగాహన కల్పించారు.

# మాద్యక ద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్ : పవన్‌కల్యాణ్

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం మాదక ద్రవ్యాలకు చిరునామాగా మార్చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. నిన్న విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం చివరకు మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చేసిందని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ములాలు ఏపీలోనే ఉండడం సిగ్గు చేటని అన్నారు.ఈ అప్రదిష్టను మోస్తున్న తరుణంలో విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ దొరకడం మరింత ఆందోళన కలిగించే విషయమని తెలిపారు.




భారీ ఎత్తున మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకోవడం వెనుక ఎవరు ఉన్నారో వెంటనే వెలికి తీయాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో డ్రగ్స్ దొరికినప్పుడు కూడా మూలాలు విజయవాడలోని ఒక ప్రముఖ ట్రేడర్‌దని తేలిందని విమర్శించారు. ఆ సంస్థ వెనుక ఉన్న పెద్దల గురించి కూడా లోతుగా విచారించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ సర్కార్ డ్రగ్స్ రాజధానిగా మార్చిందని స్వయాన ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించడం పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. కేంద్ర నిఘా సంస్థలు డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించేందుకు చేపట్టిన ఆపరేషన్ గరుడను మరింత లోతుగా చేసి రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కదరి మాజీ ఎమ్మెల్యే కందికుంటకు ఊరట

**- నకిలీ డిడిల కేసును కొట్టేసిన హైకోర్టు**

**ఆంధ్ర ప్రగతి/అనంతపురం,మార్చి22:** కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. 1999, 2003లో నకిలీ డీడీలతో బంగారం కొనుగోలు చేశారని... కందికుంట వెంకటప్రసాద్‌పై సీబీఐరెండు కేసులు నమోదు చేసింది. ఒక కేసులో ఐదు సంవత్స రాలు... మరో కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అప్పట్లో నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది.అయితే సీబీఐ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈరోజు దీనిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరగగా.. కందికుంట వెంకట ప్రసాద్‌కు అనుకూలంగా న్యాయస్థానం తీర్పు నిచ్చిం ది. దీంతో వెంకటప్రసాద్‌పై కేసులు కొట్టివే యడంతో ఆయన అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు టపా సులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు డీడీల విషయంలో అవకతవకలు జరిగాయని కందికుంటపై సీబీఐ కేసు నమోదు చేసింది. డీడీలకు సంబంధించి రూ. 8.29 కోట్లు కాజేశారనే కేసులో సీబీఐ కోర్టు కందికుంటకు ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.13 లక్షల జరిమానా విధించింది. అలాగే హైద రాబాద్ ఓల్డ్ సిటీలో ఉన్న ఎస్‌బీఐ హుస్సేన్ ఆలం బ్రాంచ్‌లో కూడా నకిలీ డీడీలకు సంబంధించి మరో రూ. 3.20




కోట్లు మోసగించారని సీబీఐ కోర్టు కందికు ంటకు ఐదేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ కందికుంట తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే కేసు కోర్టులో ఉండగానే 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేం దుకు హైకోర్టు అను మతించింది. అయితే దీనిపై అభ్య ంతరం తెలుపుతూ ఓ న్యాయవాది సుప్రీంలో పిటిషన్ వేయగా.. ఈ కేసు లో తెలంగాణ హైకోర్టులో తేల్చుకో వాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. చివరకు తెలంగాణ హైకోర్టులో విచారణకు రాగా.. కందికుంట వెంకట ప్రసాద్‌కు అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# 'రంగుల ప్రపంచం నుండి రాజకీయాల్లోకి'.. మంత్రి రోజా జీవిత చరిత్రపై బుక్ విడుదల

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 22:** రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ఆర్కే రోజా గురించి తెలియనివారు ఎవరుంటారు. అటు రాజకీయాల్లో, ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు ఆమె. సినిమాల్లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలిగిన రోజా ప్రస్తుతం రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ క్రమంలో ఆమె జీవితంపై ఓ పుస్తకం విడుదలైంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ రోజా జీవిత చరిత్రపై బుక్ విడుదల కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.రంగుల ప్రపంచం నుండి రాజీకీయాల్లోకి అనే పేరుతో రూపొందించిన రోజా జీవిత చరిత్ర పుస్తకాన్ని భూమన కరుణాకర్ రెడ్డి, అంబటి రాంబాబు కలిసి శుక్రవారం విడుదల చేశారు. పుస్తకం



విడుదల సందర్భంగా పలువురు నాయకులు, సెలబ్రిటీలు హాజరయ్యారు. ఇకపోతే.. ఈ పుస్తకం ఆధారంగా చేసుకుని రోజా బయోపిక్ ఎవరైనా తీసేందుకు ప్లాన్ చేస్తారేమో చూడాలి.

## టిడిపి నాయకులతో సమావేశమైన ఎన్ఎండి ఫరూక్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** నంద్యాల టౌన్‌లో ఉన్న టిడిపి నాయకులతో నంద్యాల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో లో ఉన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తామో వాటన్నిటినీ ప్రజలకు తెలియజేస్తూ, ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో వారికి రావాల్సిన నిధులను ఏ విధంగా దుర్వినియోగం చేసిందో వాటన్నిటిని ప్రజలకు తెలియజేయాలన్నారు.అలాగే ఓటు ప్రాధాన్యత గురించి ప్రజలకు తెలియజేస్తూ, వారందరినీ చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:** నంద్యాల టౌన్ నందమూరి నగర్ మరియు వైయస్ నగర్‌లో ఉన్న మస్జిద్ ఏ ఉస్మాన్ ఏ ఘని , మస్జిద్ ఏ ఆల్ కరీం లోశుక్రవారం ఇఫ్తార్ విందులో నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లా డుతూ.. ముస్లిం ల పవిత్రమైన మాసం ఈ రంజాన్ మాస మని ఈ మాసంలో ప్రతి ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఒకపొద్దు ఉంటారని వారికి ఆ అల్లా ఎప్పుడు తోడుంటారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, శివనాగిరెడ్డి , మరాఠీ సూరి , ఇమామ్ హుసేని , ఉమాకాంత్ , తాటికొండ మహేష్ బాబు , వడ్డే నాగేంద్ర , జనసేన నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలోని జామియా, ఖురేషీ మస్జీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమెల్సీ



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 22:**ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల పట్టణంలోని జామియా మరియు ఖురేషీ మస్జీద్, అలాగే ప్రధాన మస్జీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమెల్సీ ఇస్సాక్ బాష పాల్గొన్నారు. కార్యక్రమలో భాగంగా వీరు ప్రత్యేక ప్రార్థనలు ఆచరించి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్వయంగా వారికి ఆహార పదార్థాలను వడ్డించారు.ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టడం వల్ల అందరికీ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. రాష్ట్రం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ అల్లాకు దువా చేయాలని ముస్లిం సోదరులను కోరారు.

